- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

మంగళవారం
17-11-2026

సంపుటి : 01 సంచిక : 234 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 234 NAMASTEY MAHAAPRABHA

రాజీవ్ మరణం తర్వాత రాహుల్, ప్రియాంకలే

నాకు అమ్మ, నాన్న అయ్యారు

- ఢిల్లీలో ఘనంగా విడుదలైన సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్'
- రాజీవ్ మరణం తర్వాత పిల్లలే తనకు తల్లిదండ్రులయ్యారన్న సోనియా గాంధీ
- వేదికపై భావోద్వేగానికి లోనైన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్
- హాజరైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు 'ఇండియా' కూటమి అగ్రనేతలు
- కొద్ది రోజుల్లోనే రికార్డు స్థాయిలో 2 లక్షల ప్రతులు అమ్ముడైన పుస్తకం

03





03

లష్కరే ఉగ్రవాది లతీఫ్ భట్ హతం

- కుల్గాం జిల్లాలో భద్రతా దళాల ఎదురుకాల్పులు
- లతీఫ్ భట్‌ను మట్టుబెట్టిన సైన్యం, పోలీసు బృందాలు
- మరో ఉగ్రవాది కోసం కొనసాగుతున్న గాలింపు
- పలు ఉగ్రదాడుల్లో లతీఫ్ ప్రమేయంపై అనుమానాలు
- నవంబరు 11న సీఆర్‌పీఎఫ్ దాడిలోనూ పాత్ర ఉన్నట్లు ఆరోపణలు
- దక్షిణ కశ్మీర్‌లో భద్రతను కట్టుదిట్టం చేసిన అధికారులు

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై సీఎం రేవంత్

కసరత్తు

మూడు స్థానాల భర్తీకి అభ్యర్థుల ఎంపికపై దృష్టి



- పద్మశాలి, ముదిరాజ్ వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం
- మూడో స్థానానికి పలువురు నేతల మధ్య పోటీ
- సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపికకు యోచన
- దిల్లీ పర్యటనలో అధిష్ఠానంతో చర్చిస్తున్న సీఎం
- త్వరలోనే అభ్యర్థులపై తుది నిర్ణయం వెలువడే అవకాశం

03

తెలంగాణలో ఖాళీగా ఉన్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు వేగవంతం చేసినట్లు సమాచారం. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యమిస్తూ రెండు స్థానాలను పద్మశాలి, ముదిరాజ్ వర్గాలకు కేటాయించే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మూడో స్థానం కోసం వివిధ సామాజిక వర్గాలకు చెందిన పలువురు నేతల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. దిల్లీ పర్యటనలో కాంగ్రెస్ అధిష్ఠానంతో ఈ అంశంపై చర్చిస్తున్న ముఖ్యమంత్రి.. అభ్యర్థుల ఎంపికపై త్వరలోనే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, అభ్యర్థుల పేర్లపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.



బంగాళాఖాతంలో 'అక్వాన్'

తుపాను ముప్పు

- ఏపీ, తెలంగాణల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- నవంబరు 20, 21 తేదీల్లో తూర్పు తెలంగాణకు వర్ష సూచన
- ఉత్తర కోస్తాంధ్రకు అతి భారీ వర్షాల హెచ్చరిక
- గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచన
- పంటల రక్షణకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:నవంబర్16(మహాప్రభ) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి 'అక్వాన్' తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. తుపాను నేపథ్యంలో రెండు రాష్ట్రాల అధికారులు అప్రమత్తమయ్యారు. సముద్రంలో ఉన్న మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాలని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు వేటకు వెళ్లవద్దని సూచించారు. నవంబరు 15న అందిన వాతావరణ సమాచారం ప్రకారం.. ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో -మిగతా 3 లో



03

తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

- ఆలస్య రుసుము లేకుండా నవంబరు 26 వరకు అవకాశం
- రూ.50 అపరాధ రుసుముతో డిసెంబరు 8 వరకు చెల్లింపులు
- రూ.200 రుసుముతో డిసెంబరు 21 వరకు గడువు
- రూ.500 ఆలస్య రుసుముతో జనవరి 4 వరకు అవకాశం
- అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు
- పాఠశాల లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు

పాకిస్థాన్ సైన్యానికి భారీ షాక్

- బీఎల్ఏ కొత్త అధిపతిగా పాక్ మాజీ ఆర్మీ కెప్టెన్ రెహ్మాన్ గుల్ నియామకం
- దాడి వ్యూహాలను మార్చేసిన బీఎల్ఏ.. డ్రోన్లు, అత్యాధునిక ఆయుధాల వినియోగం
- పాక్ సైన్యంలోని అసంతృప్త అధికారులే లక్ష్యంగా ప్రత్యేక రిక్రూట్‌మెంట్ విభాగాలు
- బలోచ్ ప్రజలపై పాక్ సైన్యం దౌర్జన్యాలే ఫిరాయింపులకు ప్రధాన కారణంగా గుర్తింపు
- కొత్త చీఫ్ నియామకంతో బలోచిస్థాన్‌లో పాక్‌కు భద్రతా సవాళ్లు మరింత తీవ్రతరం

03





విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఉండొద్దు

- డిమాండ్ పెరిగినా నిరంతరాయంగా సరఫరా చేయాలి
- ఎల్‌నినోతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- రబీ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి
- గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు ఇబ్బందులు రాకూడదు
- అవసరాలను ముందుగానే అంచనా వేసి విద్యుత్ సమకూర్చుకోవాలి
- విద్యుత్ సంస్థల అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం

హైదరాబాద్, నవంబర్16(మహాప్రభ) రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించాలని సూచించారు. రానున్న రబీ సీజన్‌లో రైతులతో పాటు గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఎస్పీడీసీఎల్ సీఎండీ -మిగతా 3 లో



03

బచ్చన్లను హతమారుస్తాం

- అమితాబ్, అభిషేక్‌లను హతమారుస్తామని హెచ్చరిక
- బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు, జాకెట్లు కాపాడలేవంటూ వ్యాఖ్యలు
- ముంబయిలో 200 మంది అనుచరులు సిద్ధంగా ఉన్నారని ప్రకటన
- జల్సా నివాసం వద్ద దాడికి కుట్రపై పోలీసుల దర్యాప్తు
- లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన ఇద్దరు షూటర్ల అరెస్టు
- సామాజిక మాధ్యమంలో గోల్డీ థిల్లాన్ బెదిరింపు పోస్టు

దీక్షా దివస్‌కు బీఆర్ఎస్ భారీ ప్లాన్!

అల్గునూర్‌లో నిర్వహణకు ఏర్పాట్లు

- కేసీఆర్ ఆమరణ దీక్షకు వేదికైన చోటే స్ఫూర్తి సభ
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిపై ప్రత్యేక దృష్టి
- 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణుల సమీకరణ
- 29న రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ కార్యక్రమాలు

నవంబర్ 29న నిర్వహించనున్న దీక్షా దివస్‌ను పురస్కరించుకుని బీఆర్ఎస్ భారీ కార్యాచరణకు సిద్ధమవుతోంది. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు వేదికైన కరీంనగర్ సమీపంలోని అల్గునూర్‌లో భారీ స్ఫూర్తి సభ నిర్వహించాలని నిర్ణయించింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పెద్దపల్లి ప్రాంతం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలను పెద్ద ఎత్తున సమీకరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, గ్రామాల్లోనూ దీక్షా దివస్ కార్యక్రమాలు నిర్వహించనుంది. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే కరీంనగర్ నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.



03

కోట్లు వెచ్చించినా కాలుష్య కాసారమే

యమునా నది కలుషితంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

పరీవాహక రాష్ట్రాలకు జరిమానా విధిస్తామని గట్టి హెచ్చరిక



న్యూఢిల్లీ: నవంబర్16(మహాప్రభ)

యమున నది శుద్ధికి భారీగా నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ దాని పరిస్థితి మరింత దిగజారిందని సుప్రీంకోర్టు సోమవారం అధికార యంత్రాంగాన్ని విమర్శించింది. జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన బెంచ్ మాట్లాడుతూ, నది ఒడ్డున ఉన్న పట్టణాలు, నగరాలు, గ్రామాల్లోని పౌర పాలనా వ్యవస్థల వైఫల్యం యమున దుస్థితిని ప్రతిబింబిస్తున్నదని పేర్కొన్నది. ఆ నదిలోకి మురుగు నీటిని వదులుతున్న 520 డ్రెయిన్లను కోర్టు ప్రస్తావించింది.ప్రధాన డ్రెయిన్లలో, ప్రతి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆ నది నీటి నాణ్యతను కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించింది. ఆ నది తమ రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం లేదా జిల్లాల గుండా ప్రవహిస్తున్నప్పుడు నాణ్యత దిగజారితే సంబంధిత అధికార యంత్రాంగంపై చర్యలు తీసుకొని జరిమానా విధిస్తామని కోర్టు హెచ్చరించింది. యమున పరివాహక ప్రాంతమంతటా కాలుష్య నియంత్రణ బాధ్యత రాష్ట్రాలదని..ఒక రాష్ట్రం యమునలోకి ఎంత కాలుష్యాన్ని కలుపుతున్నది, దానిని నియంత్రించే సామర్థ్యం దానికి ఎంత ఉన్నది అనే దానిపై ఆధారపడి ఉంటుందని తెలిపింది.

ఓటు కోల్పోతే దేశ బహిష్కరణ!

-ముస్లింలలో పెరుగుతున్న పౌరసత్వ భయం

-బెంగాలీ ముస్లింలే లక్ష్యంగా ఓట్ల తొలగింపు



న్యూఢిల్లీ, నవంబర్16(మహాప్రభ)

ముంబైలోని తన ఇంటి నుంచి కూరగాయలు కొనేందుకు జూలై 19న షాహిదా ఫకీర్ తన చిన్న కుమారుడితో కలసి బయటకు వచ్చింది. సివిల్ డ్రెస్సులో ఉన్న అధికారులు తనను అదుపులోకి తీసుకొని తన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారని, అందులో గుర్తింపు పత్రాల కాపీలు ఉన్నాయని ఆమె చెప్పింది. చివరికి వారు తనను బలవంతంగా సరిహద్దు దాటించారని ఆమె చెప్పింది. ఆ అధికారులు ముంబై పోలీసు క్రైమ్ బ్రాంచ్‌కు చెందినవారని కోర్టులో దాఖలు చేసిన పత్రాలు చూపుతున్నట్టు రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. ఎవరో వెనుక నుంచి నా చేయి పట్టుకొని, వాహనంలోకి ఎక్కమని ఆదేశించారు అని బంగ్లాదేశ్‌లోని సత్ఖరాలో షాహిదా ఫకీర్ రాయిటర్స్‌కు చెప్పింది. మూడు నెలలకు పైగా ఆమె తన భర్తకు, ఇద్దరు కుమారులకు దూరంగా బంగ్లాదేశ్‌లోని ఒక గ్రామంలో నివసిస్తున్నది. దేశంలో సవరించిన ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురైన తర్వాత నిర్బంధానికి గురై, దేశం నుంచి బహిష్కరణకు లేదా పౌరసత్వం గురించి ప్రశ్నలు ఎదుర్కొన్న 10 కుటుంబాలలో ఫకీర్ ఒకరు. వారందరి వద్ద భారతీయ గుర్తింపు లేదా కుటుంబ పత్రాలు ఉండగా, తల్లిదండ్రులు, తోబుట్టువులతో సహా బంధువులు అందరూ ఓటర్ల జాబితాలో కొనసాగారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించినంత మాత్రాన ఒక వ్యక్తి విదేశీయుడని రుజువు కానప్పటికీ భారత్ చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్) అనుమానిత అక్రమ వలసదారులను గుర్తించి, బహిష్కరించే మరో కార్యక్రమంతో ఎలా పెనవేసుకుపోయిందో ఈ కేసులు చూపిస్తున్నాయి.

'మీరు సీజేఐ కుర్చీకి అర్హులు కారు'



న్యూఢిల్లీ: **నవంబర్16(మహాప్రభ**

సుప్రీంకోర్టులో సోమవారం ఊహించని పరిణామం చోటుచేసుకుంది. మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనతో కోర్టులో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అత్యవసర విచారణ కోరుతూ ఓ లాయర్, నిబంధనలను పక్కనపెట్టి నేరుగా బెంచ్ వద్దకు వెళ్లడం వివాదానికి దారితీసింది.తన కేసుకు సంబంధించిన పత్రాలను పరిశీలించాలని, నవంబర్ 2వ తేదీనే సీజేఐ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ స్పందన రాలేదని ఆయన వాదించారు. దీనిపై త్వరగా విచారించాలని ఆయన పట్టుబట్టగా, సీజేఐ సూర్యకాంత్ సరే, చూస్తాం, వేచి ఉండండి అని బదులిచ్చారు. అయితే దీనిపై అసహనం వ్యక్తం చేసిన ఆ లాయర్, మీరు ఆ కుర్చీలో కూర్చోలేరు, దానికి అర్హులు కాదు, మీకు ఆ నిజాయితీ లేదు అంటూ తీవ్రమైన వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సంచలనం సృష్టించింది.

నేను ప్రాణాలతో తిరిగి రాకపోవచ్చు: ఇమ్రాన్



రావల్పిండి నవంబర్16(మహాప్రభ)

అడియాలా జైలులో తన ఆరోగ్యం క్షీణిస్తున్నదని, బతికి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నానని పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ అత్యున్నత న్యాయమూర్తులకు తెలిపారు. జైలు పరిస్థితులు, తనకు అందుతున్న వైద్య చికిత్సపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాను బతికి ఉంటే తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానన్నారు.

పాక్ సైన్యానికి లక్ష తుర్కియే డ్రోన్లు



ఇస్లామాబాద్ నవంబర్16(మహాప్రభ)

పాకిస్థాన్ తన రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించుకునే దిశగా తుర్కియేతో భారీ ఒప్పందం కుదుర్చుకుంది. తుర్కియేకు చెందిన రక్షణ రంగ సంస్థ పసిఫిక్ టెక్నాలజీ నుంచి ఏకంగా లక్ష మెర్కుట్ ఫస్ట్ పర్సన్ వ్యూ (ఎఫ్పీవీ) డ్రోన్లను కొనుగోలు చేయనుంది. పాకిస్థాన్‌కు చెందిన ఎన్ఆర్‌టీసీ (ఎన్ఆర్టీసీ) సంస్థతో మూడేండ్ల కాలపరిమితితో ఈ ఒప్పందం కుదిరినట్లు ఉలుసావున్యా, డిఫెన్స్ బ్లాగ్ నివేదికలు వెల్లడించాయి. ఇందులో 10 ఆల్పిన్ మానవ రహిత హెలికాప్టర్లు, 25 డుర్ముల్ మినీ హెలికాప్టర్లు, 500 డెలి లాయిటరింగ్ ఆయుధాలు, 250 కోర్గాన్ గ్రౌండ్ సిస్టమ్స్ కూడా ఉన్నాయి.ఇక మెర్కుట్ ఎఫ్‌పీవీ డ్రోన్లు 20 నుంచి 30 నిమిషాల పాటు గాల్లో ఉండగలవు. గరిష్ఠంగా 8 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తాయి. వీటిలో 3 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన వెయ్యి స్టీల్ బాల్స్‌తో కూడిన పేలుడు వార్‌హెడ్ ఉంటుంది. డుర్ముల్ ఎలక్ట్రిక్ మినీ హెలికాప్టర్ తక్కువ శబ్దంతో పనిచేస్తుంది. స్వల్ప దూర నిఘా, దాడి కార్యకలాపాల కోసం రూపొందించారు. సుమారు 120 నిమిషాల పాటు గాల్లో ఉండగలదు. కేపీఏఎన్ యుద్ధ విమానాల కోసం తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నాయి.

తమిళనాడులో ఘోరం..

- చేపలు పట్టడానికి వెళ్లి, చెరువులో మునిగి.. ముగ్గురు బాలురు దుర్మరణం..!



న్యూఢిల్లీ, నవంబర్16(మహాప్రభ)

చేపలు పట్టడం కోసం వెళ్లి చెరువులో మునిగి ముగ్గురు బాలురు దుర్మరణం పాలయ్యారు. తమిళనాడు లోని కల్లకురిచి జిల్లా చిన్నసాలెం సమీపంలోని తొట్టపాడి లో (సోమవారం) ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన ముగ్గురు బాలురులో ఇద్దరు అన్నదమ్ములు కాగా, మరొకరు వారి స్నేహితుడని స్థానికులు తెలిపారు.ముగ్గురు బాలురు చేపలు పట్టడం కోసమని ఆదివారం మధ్యాహ్నం చెరువు దగ్గరికి వెళ్లారు. పిల్లలకు ఇళ్లకు రాకపోవడంతో తల్లిదండ్రులు అంతా వెతికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉదయం చెరువులో గాలించగా ముగ్గురి మృతదేహాలు బయటపడ్డాయి. దాంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులను ఇమ్మాన్యుయేల్ (11), సామ్ అబ్రహం (9), రాజా (14)గా గుర్తించారు. ఇమ్మాన్యుయేల్, సామ్ అబ్రహం సోదరులు కాగా, రాజా వారి స్నేహితుడు. చెరువు నుంచి వెలికితీసిన అనంతరం బాలుర మృతదేహాలను పోస్టుమార్టం కోసం కల్లకురిచి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. చేపలు పట్టే ప్రయత్నంలో బాలురు ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో కుట్ర జరిగినట్లు ఎలాంటి అనుమానాలు లేవని చెప్పారు. అయితే ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని తెలిపారు.

ఏడుపాయల ఆలయ హక్కుల బహిరంగ వేలం: రూ. 2.76 కోట్ల ఆదాయం

పాపన్నపేట నవంబర్16(మహాప్రభ)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానంలో వివిధ విభాగాల నిర్వహణ హక్కుల కోసం ఆలయ అధికారులు సోమవారం సీల్డ్ టెండర్ కు బహిరంగ వేలం నిర్వహించారు. ఒక సంవత్సరం కాలపరిమితికి గాను ఆలయ కార్యాలయంలో జరిగిన ఈ వేలం పాటలో భక్తుల రద్దీకి అనుగుణంగా టెండర్దారులు పోటీ పడ్డారు. వేలంలో హక్కులు దక్కించుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి:

కొబ్బరికాయల విక్రయ హక్కు

దేవస్థానం ఆవరణలో కొబ్బరికాయలు అమ్ముకునే హక్కును మెదక్ పట్టణానికి చెందిన డి. లింగోజి అత్యధికంగా రూ. 1,21,10,000 (ఒక కోటి 21 లక్షల 10 వేల రూపాయలు) పాడి దక్కించుకున్నారు.

ఒడిబియ్యం సేకరణ హక్కు

అమ్మవారికి భక్తులు సమర్పించే ఒడిబియ్యాన్ని పోగు చేసుకునే హక్కును నాగ్సన్‌పల్లికి చెందిన ఎస్. బాలరాజ్ రూ. 1,13,10,000 (ఒక కోటి 13 లక్షల 10 వేల రూపాయలు) ధరకు సొంతం చేసుకున్నారు.

పూజా సామాగ్రి విక్రయ హక్కు

ఆలయం వద్ద పూజా సామాగ్రి విక్రయించే హక్కును నాగ్సన్‌పల్లికి చెందిన బి. నరస గౌడ్ రూ. 34,50,000 (34 లక్షల 50 వేల రూపాయలు) కు



పొందారు.

పాదరక్షల భద్రపరిచే స్థలం

భక్తుల పాదరక్షలు భద్రపరిచే స్టాండ్ నిర్వహణ హక్కును నాగ్సన్‌పల్లికి చెందిన ఎం. దుర్గ గౌడ్ రూ. 7,30,000 (7 లక్షల 30 వేల రూపాయలు) కు దక్కించుకున్నారు.

మిగతా టెండర్లు వాయిదా

పై నాలుగు విభాగాల ద్వారా ఆలయానికి మొత్తం రూ. 2.76 కోట్ల ఆదాయం సమకూరింది. అయితే, మిగిలిన ఇతర విభాగాల టెండర్లకు టెండర్దారుల నుండి ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడం, ఆసక్తి చూపకపోవడంతో వాటిని తదుపరి తేదీకి వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ వేలం ప్రక్రియలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఇఓ) మఠం వీరేశం, మెదక్ జిల్లా దేవాదాయ శాఖ పర్యవేక్షకులు రంగారావు, ఆలయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో టెండర్దారులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

-బీజేవైఎం ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం..

ప్రభుత్వానికి జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుల రాము హెచ్చరిక



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం నవంబర్ 16 మహాప్రభ

దేవరకద్ర: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుల రాము మాట్లాడుతూ.. తెలంగాణలో గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేలాది మంది విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వారి విద్యాభవిష్యత్తుపై ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు కోసం కాంగ్రెస్‌కు అవకాశం కల్పించిన యువత ఆశలను ప్రస్తుత ప్రభుత్వం వమ్ము చేస్తోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశించినప్పటికీ, పరిస్థితిలో మార్పు కనిపించడం లేదన్నారు.స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థులకు ప్రభుత్వం చేసే దానం కాదని, అది వారి హక్కు అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను అడ్డుకుని నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు యశ్వంత్, బీజేపీ దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, బీజేవైఎం దేవరకద్ర పట్టణ అధ్యక్షుడు నవీన్ గౌడ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు శ్రీశైలం చారి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్, కృపాకర్, బీజేవైఎం అడ్డాకల్ మండల అధ్యక్షుడు గట్టు శివ, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సమీర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుమూర్తి స్వామి ఉద్దాల మహోత్సవంలో మందడి సరోజ్ రెడ్డి ప్రత్యేక హాజరు

భక్తిశ్రద్ధలతో ఉద్దాల పూజలు.. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేతో కలిసి స్వామివారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి





మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం: నవంబర్ 16 మహాప్రభ

దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిన్నచింతకుంట మండలం చిన్నవడేమాన్ గ్రామంలో నిర్వహించిన స్వామివారి ఉద్దాల పూజా మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డిలతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి ఉద్దాల మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మందడి సరోజ్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. కురుమూర్తి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. ఉద్దాల మహోత్సవంలో పాల్గొన్న నాయకులు స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తజన సందోహం మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ ఉద్దాల పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

బంగాళాఖాతంలో 'అక్వాన్' తుపాను ముప్పు

కేంద్రీకృతమైన అల్పపీడనం విశాఖపట్నానికి దక్షిణ ఆగ్నేయంగా సుమారు 920 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది వాయవ్య దిశగా కదులుతూ నవంబరు 16 నాటికి తుపానుగా, 17 నాటికి తీవ్ర తుపానుగా మారవచ్చని అప్పట్లో అంచనా వేశారు. నవంబరు 19 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అతి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో గంటకు 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ప్రమాదం ఉందని, గరిష్ఠంగా 145 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవచ్చని హెచ్చరించారు. తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలకు ముందస్తు హెచ్చరికలు జారీ అయ్యాయి. కోస్తాంధ్రలో నవంబరు 18 నుంచి వర్షాలు ప్రారంభమై 19, 20 తేదీల్లో తీవ్రత పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాంధ్రలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో 21 సెంటీమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని హెచ్చరించారు. ఒడిశాలోనూ నవంబరు 19 నుంచి 21 వరకు భారీ వర్షాలు కురవవచ్చని పేర్కొన్నారు. తెలంగాణలో నవంబరు 20, 21 తేదీల్లో తూర్పు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, నాగర్‌కర్నూల్, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడవచ్చని తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని సూచించింది. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నవంబరు 21, 22 తేదీల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఈ సీజన్‌లో బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మూడో తుపానుకు ఇరాన్ సూచించిన 'అక్వాన్' పేరును పెట్టారు. సముద్రం అల్లకల్లోలంగా మారే ప్రమాదం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కోతకు వచ్చిన పంటలను కాపాడుకునేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తుపాను గమనం, తీవ్రతపై వెలువడే తాజా అధికారిక సమాచారాన్ని గమనించాలని ప్రజలకు సూచించారు.

లష్కరే ఉగ్రవాది లతీఫ్ భట్ హతం



న్యూఢిల్లీ:
జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలు చేపట్టిన ఎదురుకాల్పుల్లో లష్కరే తోయిబా ఉగ్రవాది లతీఫ్ భట్ హతమయ్యాడు. మరో ఉగ్రవాదిని భద్రతా బలగాలు చుట్టుముట్టినట్లు సమాచారం. భారత సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసుల ప్రత్యేక కార్యకలాపాల బృందం సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కుల్గాం ప్రాంతానికి చెందిన లతీఫ్ భట్‌కు పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. దక్షిణ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మకాం మార్చుకుంటూ, స్థానిక సహాయకుల ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. 2026లో జరిగిన పలు ఉగ్రదాడుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. అనంత్‌నాగ్‌లోని లాల్‌చౌక్ వద్ద పోలీసు కానిస్టేబుల్ హత్య, జూలై 31న కుల్గాంలో వలస వచ్చిన వ్యక్తి హత్య ఘటనల్లోనూ అతడి పాత్రపై ఆరోపణలున్నాయి. నవంబరు 11న జరిగిన సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై దాడిలోనూ లతీఫ్ భట్ ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆ ఘటన అనంతరం ఇద్దరు ప్రత్యేక పోలీసు అధికారుల హత్య జరగడంతో దక్షిణ కశ్మీర్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు

తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫీజు గడువు పొడిగింపు



హైదరాబాద్
తెలంగాణలో 2027 పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ ఊరటనిచ్చింది. పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తూ సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబరు 26 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించింది. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం నవంబరు 26 తర్వాత రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 8 వరకు ఫీజు చెల్లించవచ్చు. రూ.200 అపరాధ రుసుముతో డిసెంబరు 10 నుంచి 21 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 23 నుంచి జనవరి 4 వరకు అవకాశం కల్పించారు. పరీక్ష ఫీజుల విషయానికి వస్తే మూడు లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులు రాసే సాధారణ విద్యార్థులు రూ.125 చెల్లించాలి. మూడు సబ్జెక్టుల వరకు రాసేవారు రూ.110 చెల్లించాల్సి ఉంటుంది. వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులు సాధారణ ఫీజుకు అదనంగా రూ.60 చెల్లించాలి. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు పరీక్ష ఫీజు నుంచి పూర్తిస్థాయి మినహాయింపు ఇచ్చారు. ఫీజు చెల్లింపులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా పాఠశాలల లాగిన్ ఉపయోగించి ఆన్‌లైన్‌లోనే పూర్తి చేయాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. మాన్యువల్ ఐఎఫ్ఎంఎస్ చలాన్లు, బ్యాంకుల ద్వారా నేరుగా తీసే భౌతిక చలాన్లను అంగీకరించబోమని వెల్లడించింది. విద్యార్థుల వివరాలను సరిచూసి, నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించింది.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు

జితేష్ వి. పాటిల్‌తో కలిసి భట్టి విక్రమార్క సోమవారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా జలవిద్యుత్ ఉత్పత్తిలో సుమారు 4 వేల మెగావాట్ల మేర కొరత ఏర్పడినప్పటికీ, ఖరీఫ్ సీజన్‌లో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా సరఫరా చేసిన అధికారులను అభినందించారు. రబీ సీజన్‌లో పొడి వాతావరణం కొనసాగితే విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశముందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి అవసరమైన విద్యుత్‌ను సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు శివాజీ, చక్రపాణి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు

హైదరాబాద్,
రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించాలని సూచించారు. రానున్న రబీ సీజన్‌లో రైతులతో పాటు గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్‌తో కలిసి భట్టి విక్రమార్క సోమవారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా జలవిద్యుత్ ఉత్పత్తిలో సుమారు 4 వేల మెగావాట్ల మేర కొరత ఏర్పడినప్పటికీ, ఖరీఫ్ సీజన్‌లో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా సరఫరా చేసిన అధికారులను అభినందించారు. రబీ సీజన్‌లో పొడి వాతావరణం కొనసాగితే విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశముందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి అవసరమైన విద్యుత్‌ను సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పాకిస్థాన్ సైన్యానికి భారీ షాక్..

-బీఎల్ఏ కొత్త అధిపతిగా పాక్ మాజీ ఆర్మీ కెప్టెన్ రెహ్మాన్ గుల్ నియామకం
-దాడి వ్యూహాలను మార్చేసిన బీఎల్ఏ.. డ్రోన్లు, అత్యాధునిక ఆయుధాల వినియోగం
-పాక్ సైన్యంలోని అసంతృప్త అధికారులే లక్ష్యంగా ప్రత్యేక రిక్రూట్‌మెంట్ విభాగాలు
-బలోచ్ ప్రజలపై పాక్ సైన్యం దౌర్జన్యాలే ఫిరాయింపులకు ప్రధాన కారణంగా గుర్తింపు
-కొత్త చీఫ్ నియామకంతో బలోచిస్థాన్‌లో పాక్‌కు భద్రతా సవాళ్లు మరింత తీవ్రతరం



బలోచిస్థాన్‌లో పాకిస్థాన్ ప్రభుత్వానికి పెను సవాల్ విసురుతున్న బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ), పాక్ సైనిక వర్గాలను నివ్వెరపరిచే నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ సైన్యంలో కెప్టెన్‌గా పనిచేసిన రెహ్మాన్ గుల్‌ను తమ కొత్త కమాండర్-ఇన్-చీఫ్‌గా నియమించింది. ఈ నియామకం బలోచిస్థాన్‌లో పోరాట స్వరూపాన్నే మార్చేసే కీలక పరిణామమని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. బీఎల్ఏ కేవలం నాయకత్వాన్ని మార్చడమే కాకుండా, తన దాడి వ్యూహాలు, ఆయుధ సంపత్తి, రిక్రూట్‌మెంట్ ప్రక్రియలోనూ సమూల మార్పులు చేపట్టి పాక్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గతంలో ఐఈడీలు, మెరుపు దాడులకే పరిమితమైన బీఎల్ఏ, ఇప్పుడు అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకుంది. సైనిక అవసరాల కోసం మార్పులు చేసిన క్వాడ్‌కాప్టర్లను (డ్రోన్లు) పాక్ భద్రతా దళాల కాన్వాయ్‌లపై దాడులకు ఉపయోగిస్తోంది. మానవ రహిత గగనతల పరికరాలతో సైనిక గస్తీ బృందాలను లక్ష్యంగా చేసుకోవడం వారి దాడులను మరింత ప్రాణాంతకంగా మార్చిందని ఓ అధికారి తెలిపారు. దీంతో పాక్ సైన్యంలో ప్రాణనష్టం గణనీయంగా పెరిగింది. బీఎల్ఏ తన సామర్థ్యాలను పెంచుకునేందుకు పాక్ సైన్యంలోని అనుభవజ్ఞులనే లక్ష్యంగా చేసుకుంది. సైన్యంలో పనిచేస్తున్న అసంతృప్త అధికారులు, సిబ్బందిని గుర్తించి, వారిని తమ వైపు తిప్పుకోవడానికి బీఎల్ఏలో ప్రత్యేక విభాగాలు పనిచేస్తున్నాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. బలోచిస్థాన్‌లో పాక్ ప్రభుత్వం, సైన్యం వ్యవహరిస్తున్న తీరుపై చాలామంది సైనికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. బలోచ్ ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలు, మహిళలపై అత్యాచారాలు, బలవంతపు అదృశ్యాలు, అభివృద్ధిని విస్మరించడం వంటి కారణాలతో పలువురు సైన్యాన్ని వీడేందుకు సిద్ధమవుతున్నారని, ఇదే బీఎల్ఏకు అవకాశంగా మారిందని తెలుస్తోంది. కొత్త చీఫ్‌గా నియమితుడైన రెహ్మాన్ గుల్ అలియాస్ మురీద్ బలోచ్, గతంలో పాక్ సైన్యంలోని 19వ ఫ్రాంటియర్ ఫోర్స్ రెజిమెంట్‌లో కమిషన్డ్ ఆఫీసర్‌గా పనిచేశారు. బలోచిస్థాన్ సమస్యపై పాక్ ప్రభుత్వ వైఖరి నచ్చకే ఆయన సైన్యం నుంచి ఫిరాయించి కొంతకాలం కిందట బీఎల్ఏలో చేరారు. స్వల్పకాలంలోనే తన ప్రతిభతో రెండో కమాండర్‌గా ఎదిగి, బీఎల్ఏకు చెందిన ప్రమాదకరమైన 'మజీద్ బ్రిగేడ్' రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. పాక్ సైనిక వ్యూహాలపై పూర్తి అవగాహన ఉన్న గుల్ నియామకం, సైన్యంలోని ఇతర అసంతృప్తులు కూడా బీఎల్ఏలో చేరేందుకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నారు. ఈ పరిణామం బలోచిస్థాన్‌లోని సహజ వనరులను విదేశాలకు అప్పగించాలనుకుంటున్న పాక్ ప్రణాళికలకు పెను సవాల్‌గా మారింది.

రాజీవ్ మరణం తర్వాత రాహుల్, ప్రియాంకలే నాకు అమ్మ, నాన్న అయ్యారు:



న్యూఢిల్లీ:
కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ రచించిన ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' సోమవారం ఢిల్లీలో ఘనంగా ఆవిష్కృతమైంది. ఈ సందర్భంగా సోనియా గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య తర్వాత తాను తీవ్ర విషాదంలో కూరుకుపోయానని, ఆ క్లిష్ట సమయంలో కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రాలే తనకు అమ్మానాన్నలా అండగా నిలిచారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాహుల్, ప్రియాంకలతో పాటు 'ఇండియా' కూటమికి చెందిన పలువురు నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. సభ ప్రారంభంలో సోనియా జీవిత ప్రస్థానంపై రూపొందించిన లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. దాన్ని వీక్షించిన ఆమె కంటతడి పెట్టారు. ఇటలీ నుంచి భారత్‌కు వచ్చి ఈ దేశంతో బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకునేందుకు తాను చేసిన ప్రయాణాన్ని ఈ పుస్తకం ప్రతిబింబిస్తుందని తెలిపారు. సమాజంలో ఒకరిగా మారడం, అనుబంధాలను పెంచుకోవడం వెనుక ఉన్న అనుభవాలను ఇందులో పంచుకున్నట్లు చెప్పారు. హార్పర్ కాలిన్స్ ఇండియా ప్రచురించిన ఈ 544 పేజీల పుస్తకం నవంబరు 10న మార్కెట్లోకి వచ్చింది. ఇప్పటికే దాదాపు రెండు లక్షల ప్రతులు అమ్ముడైనట్లు సమాచారం. రెండో ప్రపంచ యుద్ధం అనంతర ఇటలీలో తన బాల్యం, కేంబ్రిడ్జ్‌లో రాజీవ్ గాంధీతో పరిచయం, నెహ్రూ-గాంధీ కుటుంబంతో జీవితం, వ్యక్తిగత విషాదాలు, రాజకీయాల్లోకి ప్రవేశం వంటి అంశాలను సోనియా ఇందులో వివరించారు. కుటుంబం గురించి ప్రచారంలో ఉన్న కథనాలకు తన అనుభవాల ద్వారా సమాధానం చెప్పడమే ఈ రచన ఉద్దేశమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కూడా ఈ కార్యక్రమంలో తన తల్లిదండ్రుల తొలి పరిచయం గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. కేంబ్రిడ్జ్‌లోని 'వర్సిటీ రెస్టారెంట్'లో వారిద్దరూ తొలిసారి కలుసుకున్నారని చెప్పారు. తాను కొన్నేళ్ల తర్వాత అక్కడికి వెళ్లి వారి గురించి అడిగినప్పుడు, రెస్టారెంట్ సిబ్బంది ఇప్పటికీ వారిని గుర్తుపెట్టుకున్నారని తెలిపారు. తన తల్లిని చాలామంది అంతర్ముఖురాలిగా భావిస్తారని, కానీ ఆమె అందరితో కలివిడిగా మాట్లాడతారని రాహుల్ పేర్కొన్నారు. ఈ పుస్తకం తన తండ్రి జీవితానికి సంబంధించినదని, దాన్ని తన తల్లి రాశారని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, కేరళ ముఖ్యమంత్రులతో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, డింపుల్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు పలువురు విపక్ష నేతలు ఈ పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై సీఎం రేవంత్ కసరత్తు

-మూడు స్థానాల భర్తీకి అభ్యర్థుల ఎంపికపై దృష్టి
-పద్మశాలి, ముదిరాజ్ వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం
-మూడో స్థానానికి పలువురు నేతల మధ్య పోటీ
-సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపికకు యోచన
-దిల్లీ పర్యటనలో అధిష్ఠానంతో చర్చిస్తున్న సీఎం
-త్వరలోనే అభ్యర్థులపై తుది నిర్ణయం వెలువడే అవకాశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి
తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు ముమ్మరం చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. భర్తీ చేయాల్సిన మూడు స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై సీఎం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ, ప్రభుత్వ వ్యవహారాల్లో కీలక మార్పులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దిల్లీ పర్యటనలో కాంగ్రెస్ అధిష్ఠానంతో ఈ అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. గతంలో వివిధ సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా రెండు స్థానాలను పద్మశాలి, ముదిరాజ్ వర్గాలకు కేటాయించే అవకాశాలున్నట్లు ప్రచారం సాగుతోంది. పద్మశాలి వర్గం నుంచి కొండా లక్ష్మణ్ బాపూజీ కుమారి డాక్టర్ పవిత్ర వాణి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ముదిరాజ్ వర్గం నుంచి నీలం మధు, ఎం. సునీతారావు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ రెండు స్థానాల విషయంలో ముఖ్యమంత్రి ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. మూడో ఎమ్మెల్సీ స్థానం కోసం మాత్రం పలువురు ఆశావహులు పోటీ పడుతున్నారు. ఓసీ వర్గం నుంచి ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీపీ శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌రావు, గుండెపల్లి దయాసాగర్, పవన్ మల్లాది, టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి. కుమార్‌రావు, టీశాట్ సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి పేర్లు చర్చలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్సీ వర్గం నుంచి సంపత్‌కుమార్ పేరు వినిపిస్తుండగా, బీసీల నుంచి సట్టు మల్లేశం, చనగాని దయాకర్, చరత్ కౌశిక్ యాదవ్, లోకేశ్ యాదవ్, నేరెళ్ల శారద ఆశావహులుగా ఉన్నట్లు సమాచారం. తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులు కూడా మూడో స్థానాన్ని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. దిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో అభ్యర్థుల పేర్లకు ఆమోదం లభించవచ్చనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ప్రభుత్వం లేదా కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ం

దీక్షా దివస్‌కు బీఆర్ఎస్ భారీ ప్లాన్!



హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక మలుపుగా నిలిచిన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు వేదికైన అల్లునూరు మరోసారి ఉద్యమ స్ఫూర్తికి కేంద్రంగా మారనుంది. దీక్షా దివస్ సందర్భంగా ఈనెల 29న అక్కడ భారీ స్ఫూర్తి సభ నిర్వహించేందుకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తోంది. ఉద్యమ చరిత్రను మరోసారి ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపడమే లక్ష్యంగా ఈసభను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఇందుకోసం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను సమీకరించేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పెద్దపల్లి ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, క్రియాశీల కార్యకర్తలను పెద్ద సంఖ్యలో సభకు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.
ఉద్యమ ఘట్టాలను యువతకు పరిచయం చేసేలా..
నవంబర్ 29 తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రత్యేకమైన రోజు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్ర సాధన ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పింది. ఆ దీక్షతో తెలంగాణ సమాజం ఒక్కతాటిపైకి వచ్చి ఉద్యమం మరింత ఉధృతమైంది. ఈ చైతన్యవంతమైన ఘట్టాన్ని నేటి తరానికి గుర్తుచేసేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. అల్లునూర్‌లో ప్రధాన స్ఫూర్తి సభతో పాటు అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో దీక్షా దివస్ కార్యక్రమాలు చేపట్టనున్నారు. పార్టీ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణలు, కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు, తెలంగాణ తల్లికి నివాళులు, అమరవీరుల స్థూపాల వద్ద శ్రద్ధాంజలి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని ప్రతిబింబించే ఫొటోలు, పీడీ యోల ప్రదర్శనతో పాటు ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థి నాయకులు, మహిళా ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహించనున్నారు.
కేటీఆర్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం..
అల్లునూరు సభ నిర్వహణ, ఏర్పాట్లపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కసరత్తు ప్రారంభించారు. తన నివాసంలో కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై సభ నిర్వహణపై చర్చించారు. సభను విజయవంతం చేసేందుకు నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని దిశానిర్దేశం చేశారు.

సంపాదకీయం

గిగ్ కార్మికులకు సామాజిక భద్రతే నిజమైన భరోసా!



గిగ్ కార్మికులు ఆధునిక ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వాములుగా మారుతున్నారు. ఆన్‌లైన్ సేవల విస్తరణతో నగరాల నుంచి పట్టణాల వరకు వీరి సేవలు నిత్యజీవితంలో భాగమయ్యాయి. ఆహారం ఇంటికి చేరవేయడం నుంచి ప్రయాణ సదుపాయాలు, సరుకుల రవాణా, గృహ సేవల వరకు ఎన్నో అవసరాలను వీరు తీరుస్తున్నారు. వినియోగదారులకు సౌకర్యం కల్పిస్తూ, డిజిటల్ వాణిజ్యానికి ఊతమిస్తున్న ఈ కార్మికుల జీవితాల్లో మాత్రం భద్రత కొరవడుతోంది. రోజంతా రోడ్లపై తిరుగుతూ పనిచేసినా స్థిరమైన ఆదాయం ఉండదు. అనారోగ్యం, ప్రమాదం, కుటుంబ అవసరాలు ఎదురైనప్పుడు అండగా నిలిచే వ్యవస్థ చాలామందికి అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల కోసం సామాజిక భద్రతా చర్యలను ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్‌లో నవంబరు 14న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సమక్షంలో గిగ్ కార్మికుల సంక్షేమ విధానాన్ని ఆవిష్కరించారు. కార్మికుల నమోదు కోసం ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించారు. ఐదు లక్షల రూపాయల జీవిత బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఆరోగ్య రక్షణ, ప్రత్యేక గుర్తింపు కార్డులు, సంక్షేమ మండలి ఏర్పాటు వంటి చర్యలను ప్రభుత్వం ప్రకటించింది. కార్మికుల కోసం విశ్రాంతి కేంద్రాలు, పని వివరాలు, సంపాదనకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంచే అంశాలపైనా దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ కార్మికుల చట్టం అమల్లోకి రాగా, దాని నిబంధనలను మరింత స్పష్టంగా అమలు చేసే దిశగా తాజా చర్యలు చేపట్టడం స్వాగతించదగిన పరిణామం. గిగ్ కార్మికుల సమస్యలను అర్థం చేసుకోవాలంటే వారి పని స్వభావాన్ని పరిశీలించాలి. ఒకప్పుడు ఉద్యోగం అంటే నిర్ణీత పని గంటలు, నెలవారీ జీతం, సెలవులు, వైద్య సదుపాయాలు, పదవీ విరమణ ప్రయోజనాలు ఉండేవి. కానీ డిజిటల్ వేదికల ద్వారా పనిచేసే వారికి అలాంటి భరోసా చాలా సందర్భాల్లో ఉండటం లేదు. ఎంతసేపు పనిచేస్తే ఎంత ఆదాయం వస్తుందో ముందుగానే చెప్పలేని పరిస్థితి. ఒక రోజు ఎక్కువ ఆర్డర్లు వస్తే ఆదాయం పెరుగుతుంది. మరో రోజు ఆర్డర్లు తగ్గితే సంపాదన పడిపోతుంది. పెట్రోలు ఖర్చులు, వాహన నిర్వహణ, మొబైల్ రీచార్జి, ఇతర ఖర్చులన్నీ కార్మికులే భరించాలి. ఆదాయం పెరిగినట్లు కనిపించినా చేతికి మిగిలేది తక్కువే. అనారోగ్యంతో ఒకటి రెండు రోజులు పనిచేయకపోయినా కుటుంబ ఖర్చులు భారమవుతాయి. ముఖ్యంగా డెలివరీ సిబ్బంది, క్యాబ్ డ్రైవర్లు, బైక్ ట్యాక్సీ నడిపేవారు ప్రతిరోజూ ప్రమాదాల ముప్పుతో జీవిస్తున్నారు. సమయానికి సరుకులు చేరవేయాలనే ఒత్తిడి, రహదారులపై రద్దీ, వాతావరణ ప్రతికూలతలు వారి పనిని మరింత కష్టతరం చేస్తున్నాయి. వర్షం, ఎండ, చలి ఏదైనా విధి నిర్వహణ ఆగదు. రోడ్డు ప్రమాదంలో గాయపడితే వైద్య ఖర్చులతోపాటు ఆదాయం కూడా నిలిచిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో బీమా, ఆరోగ్య రక్షణ ఎంతో అవసరం. ప్రభుత్వం ప్రకటించిన బీమా సదుపాయాలు ఈ కార్మికులకు కొంత ఆర్థిక భరోసా కల్పించగలవు. అయితే ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రతి అర్హుడికి ప్రయోజనాలు అందేలా వ్యవస్థను రూపొందించాలి. ఈ రంగంలో మరో ప్రధాన సమస్య ఉద్యోగ భద్రత లేకపోవడం. కొన్ని సందర్భాల్లో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే కార్మికుల ఖాతాలను నిలిపివేయడం, రేటింగ్ తగ్గిందనే కారణంతో పనిని పరిమితం చేయడం వంటి ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఒక కార్మికుడి జీవనోపాధి పూర్తిగా ఆన్‌లైన్ వేదికపై ఆధారపడి ఉన్నప్పుడు అతని ఖాతాను ఏకపక్షంగా నిలిపివేయడం కుటుంబ జీవనాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల ఖాతా నిలిపివేతకు సరైన కారణం తెలియజేయాలి. కార్మికుడికి తన వాదన వినిపించే అవకాశం ఇవ్వాలి. సమస్యల పరిష్కారానికి స్వతంత్ర ఫిర్యాదుల వ్యవస్థ ఉండాలి. కార్మికుల పని గంటలు, ప్రయాణ దూరం, ఆదాయం, రేటింగ్‌ల వివరాలు వారికి పారదర్శకంగా అందుబాటులో ఉండాలి. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం, నిబంధనల్లో కార్మికుల నమోదు, గుర్తింపు, సంక్షేమ నిధి, ఫిర్యాదుల పరిష్కారం, కనీస పారితోషికం, చెల్లింపుల్లో పారదర్శకత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం మంచి పరిణామం. అయితే చట్టం ఉండటం ఒక దశ మాత్రమే. దాని ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో అందినప్పుడే అసలైన ఫలితం కనిపిస్తుంది. రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి గిగ్ కార్మికుడిని గుర్తించి నమోదు చేయాలి. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ వేదికలపై పనిచేస్తున్నా అతనికి ప్రయోజనాలు అందేలా విధానం ఉండాలి. వలస కార్మికులు, మహిళా కార్మికులు, చిన్న పట్టణాల్లో పనిచేసేవారు కూడా ఈ పథకం పరిధిలోకి రావాలి. అర్హతలు, బీమా క్లెయిమ్ విధానం, ప్రయోజనాల పంపిణీపై స్పష్టమైన మార్గదర్శకాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి. సంక్షేమ మండలి ఏర్పాటు కూడా కీలకమైన అంశం. కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడమే కాకుండా, పరిష్కారాలు అమలవుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షించే బాధ్యత దానికి ఉండాలి. ఈ మండలిలో కార్మిక సంఘాల ప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. కార్మికుల అభిప్రాయాలు, అనుభవాలు నిర్ణయాల్లో ప్రతిబింబించాలి. కేవలం అధికారుల ఆధ్వర్యంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల క్షేత్రస్థాయి సమస్యలు పూర్తిగా వెలుగులోకి రావు. కార్మికులే తమ సమస్యలను వివరించే అవకాశం ఉన్నప్పుడే సంక్షేమ విధానాలు సమర్థంగా రూపొందుతాయి. ఫిర్యాదుల పరిష్కారానికి కాలపరిమితి నిర్ణయించి, పరిష్కారం కాని అంశాలపై ఉన్నతస్థాయిలో సమీక్ష జరగాలి. విశ్రాంతి కేంద్రాల ఏర్పాటు కూడా అవసరమైన చర్యే. నగరాల్లో గంటల తరబడి వాహనాలు నడిపే డ్రైవర్లు, డెలివరీ సిబ్బందికి విశ్రాంతి తీసుకునేందుకు సరైన ప్రదేశాలు ఉండటం లేదు. తాగునీరు, మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్, మొబైల్ ఛార్జింగ్ వంటి సదుపాయాలు కల్పిస్తే వారి పని పరిస్థితులు మెరుగుపడతాయి. ముఖ్యంగా మహిళా గిగ్ కార్మికుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. రాత్రి వేళల్లో పనిచేసే మహిళలకు సురక్షితమైన విశ్రాంతి కేంద్రాలు, అత్యవసర సహాయ వ్యవస్థ అందుబాటులో ఉండాలి. లైంగిక వేధింపుల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించే యంత్రాంగం కూడా సమర్థంగా పనిచేయాలి. కార్మికుల సంక్షేమానికి నిధుల సమీకరణ, వాటి వినియోగంలో పారదర్శకత అత్యంత ముఖ్యం. ప్రతి లావాదేవీపై నిర్దిష్ట వాటాను సంక్షేమ నిధికి జమ చేసే విధానం గురించి ప్రభుత్వం ప్రకటించిన అంశాలు సమర్థంగా అమలుకావాలి. ఈ నిధికి ఎవరు ఎంత చెల్లిస్తున్నారు? ఎంత మొత్తం జమ అవుతోంది? ఎంత ఖర్చు చేస్తున్నారు? ఎవరికి ప్రయోజనం అందింది? అనే వివరాలను క్రమం తప్పకుండా వెల్లడించాలి. సంక్షేమ నిధులు ఇతర అవసరాలకు మళ్లకుండా చట్టపరమైన నియంత్రణ ఉండాలి. వేదికల నిర్వహణ సంస్థలు కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తించాలి. కార్మికుల శ్రమతోనే తమ వ్యాపారాలు విస్తరిస్తున్నాయని గుర్తించి, సంక్షేమానికి తగిన వాటా అందించాలి.ప్రభుత్వం మరో ముఖ్యమైన అంశంపై దృష్టి పెట్టాలి. గిగ్ కార్మికుల ఆదాయం స్థిరంగా ఉండేలా కనీస పారితోషికానికి సంబంధించిన విధానం రూపొందించాలి. ఒక్కో పని లేదా ప్రయాణానికి చెల్లించే మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు దూరం, సమయం, ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవాలి.

నారాయణగిరిపై వెలిగిన వేల దీపాలు..

-భక్తితో పులకించిన మార్కండేయ మందిరం



గాంధారి, నవంబర్ 16 (మహాప్రభ)
గాంధారి మండల కేంద్రంలోని నారాయణగిరిపై వెలసిన శ్రీ శివ భక్త మార్కండేయ మందిరంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. నందీశ్వరుడి ఎదుట, గర్భాలయం ముందు మహిళలు లింగాకారంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అర్చన, హారతి నిత్యం పూజ చేసే హరీష్ పంతులు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్తీక దీపోత్సవంలో గ్రామ సర్పంచ్ రేణుక సంజీవ్ యాదవ్ తో పాటు స్వప్న, మాధవి, రూప, మానస తదితర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిభావంతో పూజలు చేశారు.భక్తుల భక్తిశ్రద్ధలు, దీపాల వెలుగులతో నారాయణగిరి కొండంతా శివనామస్మరణతో మార్మోగిపోయింది.

నూతన పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ..

ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

-పి ఎ సి ఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి



శివ్వంపేట నవంబర్ 16(మహాప్రభ)
నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయికృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా శివ్వంపేట్ మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి మంత్రి కి మర్యాదపూర్వకంగా ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ సాయికృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా నూతనంగా మంజూరైన పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.అనంతరం శివ్వంపేట్ మండలం దంతాన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని శివ్వంపేట్ మండల పాక్స్ చైర్మన్ శ్రీ చింతల వెంకట్రాంరెడ్డి గారు ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు, పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వ కృషి అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఎర్ర నగేష్ ను పరమశించిన డిసిసి కార్యదర్శి యువ న్యాయవాది మద్దిమడుగు రామస్వామి



దేవరకొండ నవంబర్ 16 (మహాప్రభ)
కాంగ్రెస్ పార్టీ కొండ భీమనపల్లి కి చెందిన వార్డ్ మెంబర్ ఎర్ర నగేష్ ను పరామర్శించిన డిసిసి కార్యదర్శి యువ న్యాయవాది మద్దిమడుగు రామస్వామి సోమవారం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ నగేష్ గృహానికి వెళ్లి పరామర్శించారు

పిల్లల మాటకు విలువ ఇద్దాం.. వారి అభిప్రాయాలను గౌరవిద్దాం.

-నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్.

-ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార విధానాన్ని విద్యార్థులకు వివరించిన జిల్లా అదనపు కలెక్టర్.

-జిల్లావ్యాప్తంగా పిల్లల ప్రజావాణికి 06 దరఖాస్తులు

----జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా -16నవంబర్ (మహాప్రభ).
బాలల హక్కుల పరిరక్షణ, పిల్లల సమస్యల పరిష్కారంతో పాటు వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో జిల్లాలో ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.
సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో “నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్” అనే నినాదంతో నిర్వహించిన పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించి, ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారు చదువుతున్న పాఠశాలల్లో, నివసిస్తున్న ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను శ్రద్ధగా విని, వారు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించారు.
అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ,,ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కార విధానం, వివిధ శాఖల అధికారులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులకు స్వయంగా వివరించారు.
ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, ఏవో యూనస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం





నర్సాపూర్‌లో లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ..

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నర్సాపూర్, నవంబర్ 16 (మహా ప్రభ):
మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయికృష్ణ గార్డెన్స్‌లో సోమవారం నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి హాజరై లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేయడం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల పింఛన్లు మంజూరు చేసినట్లు, సుమారు రూ.3 వేల కోట్లతో పింఛన్లు అందిస్తున్నట్లు నాయకులు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు నర్సాపూర్ నియోజకవర్గంలో రూ.10 కోట్లతో మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళల ఆధ్వర్యంలో 21 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని, త్వరలోనే నర్సాపూర్‌లో మహిళల నిర్వహణలో పెట్రోల్ బంకును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో రూ.46 వేల కోట్ల బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేటకు రానున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వరి సాగుతో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని, ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్, ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆగ్రహ సునామీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం

-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 16(మహాప్రభ)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటల గారడీలతో కాలయాపన చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు.సోమవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండలం కేశంనేనిపల్లి గ్రామానికి చెందిన 20కుటుంబాలు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....అడ్డమైన హామీలు, అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాలు, విమర్శలు పక్కనపెట్టి ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రైతాంగం సగౌరవంగా జీవించిందని రవీంద్ర కుమార్ గుర్తుచేశారు. 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్, పుష్కలంగా సాగునీరు, సకాలంలో యూరియా, ఎరువుల పంపిణీ, పంట వేయగానే రైతుబంధు సాయం, ధాన్యం కొనుగోళ్లలో పకడ్బందీ వ్యవస్థతో రైతులకు అండగా నిలిచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఆ వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని విమర్శించారు.రాష్ట్రంలో విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగునీరు అందక, యూరియా సకాలంలో దొరక్క, పండించిన ధాన్యాన్ని విక్రయించుకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, ఎరువులు అందించడంతో పాటు రైతు సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వ మెడలు వంచి కేసీఆర్ హయాంలో అమలైన రైతు సంక్షేమాన్ని తిరిగి సాధించుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనల్లో చేస్తున్న ప్రసంగాలు, సునామీలు సృష్టిస్తామంటూ చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ.. రూ.50 లక్షల లంచం ఇస్తూ పట్టుబడి జైలుకు వెళ్లింది ఎవరో, అసలైన కేడీ ఎవరో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని ఘాటుగా వ్యాఖ్యానించారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరికాదని, డొల్ల ప్రసంగాలతో ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. రైతుల కడుపు మండితే ఉవ్వెత్తున ఎగిసిపడే ఆగ్రహ సునామీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు.యూత్ డిక్లరేషన్ పేరుతో విద్యార్థులు, నిరుద్యోగులు, యువతీ యువకులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ధనబలాన్ని నమ్ముకుందని, యువత మాత్రం తమ సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ప్రజా సంక్షేమం కంటే దోపిడీ పాలనకే ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన ప్రజల్లో నెలకొందని ఆరోపించారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయామని భావిస్తున్న ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, రైతు సంక్షేమం మళ్లీ పూర్వ వైభవం పొందాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. కేసీఆర్‌కు ఎప్పుడు ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని రమావత్ రవీంద్ర కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ,సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, దూదిపాల రాజేందర్ రెడ్డి, తోటకూరి పరమేష్, ఎర్ర యాదగిరి,బొడ్డుపల్లి మహేందర్, బొగది కృష్ణా రెడ్డి,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ రవి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రమావత్ యాదగిరి, వార్డు సభ్యులు రమావత్ నాగు, జటావత్ అచ్చి,రమావత్ హనుమంత్, కాంగ్రెస్ నాయకులు రామావత్ భగవాన్,భాస్కర్, అనిల్, బాల్ సింగ్,రమేష్, మూడవతు రెడ్డి, రమావత్ రమేష్,వెంకట్రామ్, దేవ్ సింగ్, బాలు నాయక్,బిక్షం, మోతిలాల్, దానవత్ సాంబ,రమావత్ ముఖేష్ తదితరులు పాల్గొన్నారు

కృష్ణాజివాడి పాఠశాలను సందర్శించిన ఎఫ్ఎల్ఎన్ సభ్యులు లాల్‌సింగ్

-విద్యాబోధన, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై పరిశీలన

తాడ్వాయి, నవంబర్ 16 (మహాప్రభ):

కామారెడ్డి జిల్లా పరిధిలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో భాగంగా సోమవారం తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి ఎంపీపీఎస్ పాఠశాలను ఎఫ్ఎల్ఎన్ సభ్యులు లాల్‌సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామస్వామి సైతం పాఠశాలను సందర్శించి విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు శాతం, సిబ్బంది పనితీరు, విద్యార్థుల హాజరు, పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని, విద్యార్థుల అభ్యసన స్థాయిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు తీరు, తరగతుల వారీగా విద్యార్థులు సాధిస్తున్న అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులలో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను మరింత



పెంపొందించేలా బోధన సాగించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంజిత్ పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ఎఫ్ఎల్ఎన్ సభ్యులు, మండల విద్యాధికారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎఫ్ఎల్ఎన్ సభ్యులు లాల్‌సింగ్ సమస్యల పరిష్కారానికి జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ప్రాథమిక స్థాయిలోనే పటిష్టమైన అభ్యసన పునాదులు ఏర్పడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంజిత్, ఎంఈఓ రామస్వామి, సహ ఉపాధ్యాయురాలు సంగుబాయి, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కురుమూర్తి స్వామి ఉద్దాల మహోత్సవం

-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి

-స్వామివారి పాదుకల పల్లకీసేవలో పాల్గొని ప్రత్యేక దర్శనం.. నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థన



మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర: దేవరకద్ర నియోజకవర్గం నవంబర్ 16 మహాప్రభ

కలియుగ ప్రత్యక్ష దైవం, పేదల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు భక్తిపారవశ్యంతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చిన్న చింతకుంట మండలం పల్లమర్రి గ్రామంలో నిర్వహించిన స్వామివారి ఉద్దాల చాట ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (జీఎంఆర్) భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం చిన్న వడ్డేమాన్ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామివారి ఉద్దాల మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారి పాదుకలను పల్లకీసేవలో పాల్గొని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తి భావంతో సాగిన పూజా కార్యక్రమాలు, ఉత్సవ వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ కురుమూర్తి స్వామివారి దివ్య ఆశీస్సులు దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

కురుమూర్తి స్వామి ఉద్దాల మహోత్సవంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు

వడ్డేమాన్‌లో ఉద్దాలను దర్శించుకున్న మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి.. భక్తిశ్రద్ధలతో పూజలు



మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర: నియోజకవర్గం నవంబర్ 16 మహాప్రభ

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన చిన్నచింతకుంట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఉద్దాల మహోత్సవం సందర్భంగా వడ్డేమాన్ గ్రామంలో ఏర్పాటు చేసిన స్వామివారి ఉద్దాలను మాజీ మంత్రి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి హాజరై స్వామివారి ఉద్దాలను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముగ్గురు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని భక్తితో పూజలు నిర్వహించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెట్టి నరసింహారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ డోకూర్ నరేందర్ రెడ్డి, మున్నూరు బాలరాజు, సత్యం, సాగర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కురుమూర్తి స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వడ్డేమాన్ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

నూతన సబ్ కలెక్టర్ బత్తుల వనజ కు శుభాకాంక్షలు తెలిపిన సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



దేవరకొండ నవంబర్ 16(మహాప్రభ)

దేవరకొండ పట్టణంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతనముగా దేవరకొండకు సబ్ కలెక్టర్గా వచ్చిన బత్తుల వనజను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి మీరు రావడం ఎంతో గర్వకారణమని వెనుకబడిన ప్రాంతం కావున ఇక్కడ ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. దానితోపాటు పట్టణంలో ఉన్నటువంటి భూ సమస్యలపై మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను హాస్టల్ల సొంత భవనాల ఏర్పాటుకు స్థలం కేటాయించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. మా సహాయ సహకారాలు రెవెన్యూ డిపార్ట్మెంట్ కు ఎల్లప్పుడు ఉంటాయని మీ సహాయ సహకారాలు ప్రజాసేవ చేసేటటువంటి మాకు చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పం వీరయ్య, మునగాల గణేష్, నీల సంధ్యారాణి, జూలూరు రేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యులు డా. కొర్ర కిషన్ నాయక్‌కు ఘన సన్మానం



దేవరకొండ నవంబర్ 16 (మహాప్రభ)

ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం--2005 పకడ్బందీగా అమలు చేయాలి -- డా. కొర్ర కిషన్ నాయక్ నల్గొండ జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యులు, రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ (ఆర్టిఐఏఎస్) రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ ను ఆర్టీఐఏఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి . జిలానీ, నాగర్ కర్నూల్ జిల్లా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం--2005 గురించి ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల నుంచి పారదర్శకంగా సమాచారం అందించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం--2005ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ప్రజలకు అవసరమైన సమాచారాన్ని స్వచ్ఛందంగా నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని తెలిపారు. దీనివల్ల ప్రజలు సమాచారాన్ని సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సాధించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి . జిలానీ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు లింగమయ్య, ఉపాధ్యక్షులు రామకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కి పోరు.. కార్యాలయాలకు రారు..

- సమయం 11 దాటిన సార్లు రారు!

-ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం.. ఉద్యోగులకు వరం

-కార్యాలయాల్లో గాడి తప్పిన సమయపాలన

- ప్రజావాణికి సైతం గైర్హాజరు



పాపన్నపేట, నవంబర్16(మహాప్రభ)

ప్రభుత్వ కార్యాలయానికి ఒకరిద్దరు ఉద్యోగులు ఆలస్యంగా వచ్చారంటే అవేవో కారణాలు చెబుతుంటారు. ఏకంగా వివిధ శాఖల అధికారులు, దిగువ స్థాయి ఉద్యోగులందరూ ఉదయం 11 గంటలు దాటిన కార్యాలయానికి రాకపోతే.. తమ పరిస్థితి ఏంటని వివిధ పనులపై కార్యాలయాలకు ఇచ్చే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సిబ్బంది వివిధ సమయాల్లో రావడంతో ఇబ్బందుల పాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాపన్నపేట ఎంపీడీఓ కార్యాలయం లో సమయం 11 అవుతున్న కార్యాలయానికి సిబ్బంది రాకపోవడం గమనార్హం.

ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపల కారణం..

అధికారులు, హిందీ స్థాయి సిబ్బంది సమయపాలన పాటించకపోవడమనేది ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని, అధికారులు సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ప్రజావాణికి గైర్హాజరు.. 11:30 వరకు తాపీగా చేరుకున్న అధికారులు

ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సైతం అధికారులు గైర్హాజరవుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలు శాఖల అధికారులు హాజరు కాలేదు. వచ్చిన అధికారులు సైతం ఒక్కొక్కరుగా 11:30 వరకు తాపీగా చేరుకున్నారు.

మూడు మండలాల్లో 1,784 కుటుంబాలకు చేయూత పింఛన్లు

-ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆధ్వర్యంలో మంజూరు పత్రాల పంపిణీ..

-అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి



ఎల్లారెడ్డి, నవంబర్ 16, (మహాప్రభ)

అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ అన్నారు. లింగంపేట పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్స్‌లో సోమవారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన 1,784 మంది నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

మండలాల వారీగా లింగంపేటలో 643, ఎల్లారెడ్డి మండలంతో పాటు మున్సిపాలిటీలో 661, నాగిరెడ్డిపేట మండలంలో 480 కుటుంబాలకు పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు, ఫైలేరియా బాధితులు తదితర అర్హులైన వారు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడే భరోసా అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేద కుటుంబాల సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి పత్రికా రంగమే వెన్నెముక.. ప్రజా సమస్యలపై జర్నలిస్టుల కలం అక్షరాయుధం

–ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి నవంబర్ 16 మహాప్రభ

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.బి ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుంచుతూ సమాజ చైతన్యానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.వనపర్తి నియోజకవర్గంలోని జర్నలిస్టు మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు మరింత నిబద్ధతతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి బాధితులకు న్యాయం చేయాలి

-- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.,

-బాధితుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం

-సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి

-సోమవారం ప్రజావాణిలో 11 ఫిర్యాదుల స్వీకరణ



వనపర్తి నవంబర్ 16 మహాప్రభ

: ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 11 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీశ్రీ మతి సునిత రెడ్డి, ఐపీఎస్., గారికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ గారు చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 11 ఫిర్యాదుల్లో

02–భార్య భర్తల

02– భూతగాదాల ఫిర్యాదులు

07– పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

ఉన్నత పాఠశాలలో నేత్ర పరీక్ష శిబిరం

-47 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



గాంధారి నవంబర్ 16 (మహాప్రభ)

గాంధారి మండలం గండివేట్ గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు కంటి అద్దాలు దృష్టి సమస్యలు పరిశీలించారు.రాంపూర్ గడ్డ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం రోజున పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 47 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె. వైద్యులు డాక్టర్ ఇస్తియానత్ అలీ, ఆప్తాల్మిక్ అధికారి బి. హరికిషన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రాణి, ఆర్.బి.ఎస్.కె. ఫార్మసిస్ట్ ఎల్లేషం, ఏఎన్ఎం జయసుధ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మున్సిపాలిటీలో కొత్త చేయూత పెన్షన్ల పంపిణీ

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి నవంబర్ 16 మహా ప్రభ

పెబ్బేరు, మున్సిపాలిటీ, మండలంలో కలిపి 715 కొత్త చేయుత పెన్షన్ల మంజూరు.. స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ కొత్తకాపు శివసేనా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ఉత్తర్వు ప్రతులను లబ్ధిదారులకు అందజేసిన వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి గత ప్రభుత్వాల హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ప్రజా ప్రభుత్వం అదనంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నవంబర్ 19వ తేదీ నుంచి ఇందిరా కుటుంబ జీవిత బీమా యోజన పథకం ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా కల్పించనున్నాంలి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం -- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నూతన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీలి ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ, పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సోమవారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని వల్లపు రెడ్డి అనసూయమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ప్రజా ప్రభుత్వం అదనంగా మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలు ప్రవేశపెట్టగా, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 108 అంబులెన్స్ సేవలు, రూ.200 పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలయ్యాయని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వాల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్యసాయం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతుభరోసా, రైతుబీమా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త



రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే ప్రతి నెలా సుమారు 38 వేల మంది లబ్ధిదారులకు 9.50 కోట్ల రూపాయలు పెన్షన్ రూపేణా ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతం కొత్తగా మంజూరు చేసిన చేయూత పెన్షన్లతో కలిపి సుమారు రూ.11 కోట్లను పెన్షన్ల రూపంలో అందిస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, గుడిసెలు లేని వనపర్తి నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మరో 276 ఇళ్ళు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్నదమ్ముల మధ్య భూతగాదాల చిచ్చు పెట్టిన మాయదారి ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీన ప్రారంభించనున్న ఇందిరా కుటుంబ జీవిత బీమా యోజన పథకం ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా కల్పించనున్నామని, కుటుంబ పెద్ద మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకం గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని కోరారు.

ప్రస్తుతం కరవు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని, విద్యుత్తును ఆదా చేయాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు.లి

గత పదేళ్ల పాలనలో గత పాలకులు చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రేషన్ కార్డులు, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సిలిండర్ సబ్సిడీ వంటి పథకాలతో పాటు అన్ని కులాలు, మతాల వారికి ఎలాంటి వివక్ష లేకుండా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మొదటి విడతలో కొత్తగా 730 మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయగా, తదుపరి విడతల్లో అర్హులైన వృద్ధులకు కూడా పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు కుటుంబ, సామాజిక, ఆర్థిక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేస్తున్నాం -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. మండల, మున్సిపల్ పరిధిలో గెజిటెడ్ అధికారుల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన, ధ్రువీకరణ పూర్తి చేసిన అనంతరం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి చేయూత పెన్షన్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు ఈ రోజు మంజూరీ పత్రాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం వనపర్తి జిల్లాలో సుమారు 70 వేల మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల ద్వారా ప్రతి నెలా రూ.17 కోట్లను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. తాజాగా జిల్లావ్యాప్తంగా మరో 8,500 మంది నూతన లబ్ధిదారులు పెన్షన్ల జాబితాలో చేరారని వెల్లడించారు. పెబ్బేరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో గతంలో 5,250 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉండగా, తాజాగా మరో 730 మందిని అర్హులుగా గుర్తించి ఎంపిక చేసినట్లు వివరించారు.నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే ప్రతి నెలా పెన్షన్ నగదు జమ అవుతుందని, లబ్ధిదారులు ఈ మొత్తాన్ని తమ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు నూతనంగా ఎంపికైన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. అదేవిధంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎ.శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పి. డి. డిఆర్డీఓ ఉమాదేవి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నూతన పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం గురుకుల పాఠశాల మరియు కళాశాలను తనిఖీ చేసిన స్పెషలాఫీసం

వనపర్తి నవంబర్ 16 మహా ప్రభ

వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని నేడు 16.11.2026న ఉదయం అల్పాహార సమయంలో మదనాపూర్‌లోని తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ బాలుర జూనియర్ కళాశాల వసతి గృహాన్ని ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ మరియు మండల ప్రత్యేక అధికారి, మదనాపూర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటగది, భోజనశాల, చేతులు కడుక్కునే ప్రదేశం, వంట పాత్రలు, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, స్నానపు గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఆహార పదార్థాల నిల్వ, వాటి గడువు తేదీలు, కూరగాయల నాణ్యత, స్టాక్ రిజిస్టర్, డైలీ ఇష్యూ రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు.

వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

తనిఖీ సమయంలో వంటగది, భోజనశాల పరిసరాలు ఆశించిన స్థాయిలో పరిశుభ్రంగా లేవని, వంట సిబ్బంది వ్యక్తిగత శుభ్రత పాటించడం లేదని గుర్తించారు. వంట సమయంలో వంట పాత్రలు, వంట ప్రదేశం పరిశుభ్రంగా ఉంచాలని, వంట సిబ్బంది తప్పనిసరిగా శుభ్రమైన దుస్తులు ధరించాలని, నిర్దిష్ట డ్రెస్ కోడ్ పాటించాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు.

చేతులు కడుక్కునే ప్రదేశంలో సబ్బు తప్పనిసరి

విద్యార్థులు చేతులు కడుక్కునే ప్రదేశంలో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో పాటు సబ్బు అందుబాటులో లేకపోవడాన్ని గమనించారు. విద్యార్థులు భోజనానికి ముందు, తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకునేలా చూడాలని, చేతులు కడుక్కునే ప్రదేశంలో ఎల్లప్పుడూ సబ్బు అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు.

ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యత పరిశీలన

వంటకు ఉపయోగించే ఆహార పదార్థాల గడువు తేదీలను పరిశీలించి, నాణ్యమైన మరియు తాజా కూరగాయలను మాత్రమే వంటకు ఉపయోగించాలని



సూచించారు. వంట సిబ్బంది వంట చేసే సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వంట పూర్తయిన అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు కనీసం ఒక సిబ్బంది సభ్యుడు ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను నిర్ధారించిన తర్వాతే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.

స్టాక్ రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు పరిశీలన

స్టోర్ రూమ్‌లోని నిల్వలను, స్టాక్ రిజిస్టర్ మరియు డైలీ ఇష్యూ రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. విద్యార్థుల రోజువారీ హాజరు శాతాన్ని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల వాస్తవ హాజరుకు అనుగుణంగా ప్రతిరోజూ వంటకు అవసరమైన సరుకుల వినియోగం, నిల్వల వివరాలను రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని స్టోర్ రూమ్ ఇన్‌చార్జి మరియు ప్రిన్సిపాల్‌కు సూచించారు. విద్యార్థులు మరియు సిబ్బంది హాజరు రిజిస్టర్లను కూడా తనిఖీ చేశారు.

మరుగుదొడ్లు, స్నానపు గదుల పరిశుభ్రత

వసతి గృహంలోని మరుగుదొడ్లు, స్నానపు గదులు పరిశుభ్రంగా నిర్వహించబడటం లేదని గుర్తించి, వాటిని ప్రతిరోజూ క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించాలని సూచించారు.

విద్యార్థులతో కలిసి అల్పాహారం

తనిఖీ అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించి, వారికి అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు.

ప్రిన్సిపాల్, వార్డెన్‌కు హెచ్చరిక

వసతి గృహంలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ఆహార కలుషితం కారణంగా ఫుడ్ పాయిజనింగ్ వంటి సంఘటనలు చోటుచేసుకుంటే ప్రిన్సిపాల్ మరియు ఫుడ్ ఇన్‌చార్జిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి తనిఖీ నాటికి వంటగది, భోజనశాల, చేతులు కడుక్కునే ప్రదేశం, మరుగుదొడ్లు మరియు మొత్తం వసతి గృహ ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని, లేనిపక్షంలో ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఏం డి. సిరాజ్ ఉద్దీన్ అహ్మద్ మండల ప్రత్యేక అధికారి మదపుర సృష్టం చేశారు.

పేదల జీవితాలకు భరోసా..
సంక్షేమానికి సరికొత్త భాష్యం!





-పెద్దవంగర మండలంలో 513 మందికి నూతన పింఛన్లు మంజూరు

-అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం

-- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

పెద్దవంగర: నవంబర్ 16 (మహాప్రభ)
నిరుపేదల కష్టాల్లో తోడుగా నిలుస్తూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా ఉండటమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పెద్దవంగర మండలంలో 513 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన పింఛన్ల మంజూరుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వారికి ప్రభుత్వపరంగా అండదండలు అందించాలనే ఉద్దేశంతో అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. సమాజంలో ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందులతో కుంగిపోకూడదనే లక్ష్యంతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.
పింఛన్ అనేది కేవలం నెలవారీ ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధాప్యంలో ఉన్నవారికి, జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ప్రభుత్వం అందించే ఆత్మీయ ఆసరా అని ఎమ్మెల్యే అభివర్ణించారు. ప్రతి నెలా అందే పింఛన్ సొమ్ముతో లబ్ధిదారులు తమ నిత్యావసరాలను తీర్చుకోవడంతో పాటు ఆర్థికంగా కొంత వెసులుబాటు పొందుతారని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు ఈ ఆర్థిక తోడ్పాటు దోహదపడుతుందని పేర్కొన్నారు.
పెద్దవంగర మండలంలో ఒకేసారి 513 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలు ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్నవారి వివరాలను గుర్తించి, నిబంధనల ప్రకారం వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని తెలిపారు.
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని యశస్విని రెడ్డి పేర్కొన్నారు. పేదలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం, అభ్యున్నతే ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
లబ్ధిదారుల్లో హర్షాతిరేకం
నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తమకు పింఛన్లు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి నెలా అందే ఆర్థిక సహాయం కుటుంబ అవసరాలను తీర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో తమకు ఆర్థిక భరోసా లభించిందని హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంబంధిత అధికారులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ మళ్లీ సీఎం కావాలంటూ ఏడుపాయల నుంచి ఎర్రవల్లికి పాదయాత్ర



పాపన్నపేట నవంబర్16(మహా ప్రభ)
బి ఆర్ ఎస్ అధినేత కేసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో కేసీఆర్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 15 మంది బీఆర్ఎస్ నేతలు ఎర్రవల్లికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ పూజా కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, తో పాటు కాల్వకుంట్ల సర్పంచ్ అందే కొండల్ రెడ్డి, చిన్న శంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, నాయకులు కొత్తూరు శ్రీనివాస్, గంజి నవీన్, వినయ్, సాయి, మొర్రం రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలలో ద్వితీయ స్థానం

-పోతంగల్ కలాన్ విద్యార్థులకు అభినందనల వెల్లువ



గాంధారి నవంబర్ 16 (మహాప్రభ)
గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్. సెపక్ తక్రా పోటీలలో ద్వితీయ స్థానం సాధించారు.జనగామ జిల్లా దామరంచలో ఈ నెల 12 నుండి 14 వరకు జరిగిన ఈ పోటీలలోపోతంగల్ కలాన్ విద్యార్థులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టుకు నాయకత్వం వహించారు. సాత్విక, హరిస్మిత, కవితలు మంచి ప్రతిభ కనబరచడంతో జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రంగారావు, కామారెడ్డి జిల్లా సెక్రెటరీ శ్రీధర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాల్ రాజ్, ఉప సర్పంచ్ సంజీవ్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సాబెర్, గ్రామస్తులు అభినందించారు.

రాంరెడ్డిపల్లిలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ లపంగి నరసింహ.



దేవరకొండ డివిజన్ నవంబర్ 16(మహాప్రభ)
మర్రిగూడమండలపరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో భూగర్భజలాలపెంపొందించే దిశగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామ సర్పంచ్ లపంగినర్సింహా ఆధ్వర్యంలోగ్రామంలోని కాటికప్రమీల, సంధ్య యాదమ్మ,అయితగోని రాజు, వడ్డె కిరణ్, పగిళ్ల కోటయ్యల నివాసాల వద్ద నూతన ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లపంగి నర్సింహా మాట్లాడుతూ.ఒక్కోఇంకుడు గుంత నిర్మాణానికి ప్రభుత్వం రూ.6,500 చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేస్తోందని తెలిపారు.నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామంలో ఇంకుడుగుంతలు లేని వారందరూ ప్రభుత్వ కల్పిస్తున్న ఈ సువర్ణ వకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనిఆయనపిలుపునిచ్చారుఈకార్యక్రమంలోఉపసర్పంచ్ పొగాకు పెద్ద సైదులు, కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ రాగుల రాములు, వార్డు సభ్యులు భీమన గోని మల్లమ్మ యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంటయాదయ్య, పగిళ్ల యాదమ్మ శంకర్,కొత్త లింగస్వామి.లపంగిమహేందర్,కడారి ఎర్రయ్య పగిళ్ల వంశీ, తదితరులు పాల్గొన్నారు.

నేరడగొమ్ము మండలంనూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ఎస్ దేవరకొండ నియోజవర్గం నాయకులు వడ్త్య రమేష్.



దేవరకొండ డివిజన్ నవంబర్ 16 (మహాప్రభ)
నేరడగొమ్మ మండలం కొత్తపల్లికిచెందినవెంకటయ్య నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేరడగొమ్మ మండలం అధ్యక్షులు లోకసాని తిరుపతన్న, కేతవత్ పుల్ సింగ్ నాయక్ నేనావత్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శ



దేవరకొండ నవంబర్ 16(మహాప్రభ)
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నాయనమ్మ చామల రంగనాయకమ్మ దశదిన కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరయ్యారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ , చామల రంగనాయకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా దివంగత రంగనాయకమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ వెంట డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్కాట్ శిక్షణతో క్రమశిక్షణ, స్నేహభావం.

-దేశానికి సైనికులు ఏ విధంగా కష్టపడతారో

-స్కాట్ మాస్టర్,గైడ్ క్యాప్టెన్ కూడా సైనికుడిగా తయారు చేయాలి

---మెదక్ జిల్లా విద్యాధికారి రాజు



మెదక్ జిల్లా -16నవంబర్ (మహాప్రభ).
స్కాట్,గైడ్ శిక్షణ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక సేవ, దేశభక్తి పెంపందుతుందని మెదక్ జిల్లా విద్యాధికారి రాజు పేర్కొన్నారు. సోమవారం హవేలీ ఘనపూర్ మండలం మహాత్మా గాంధీ జ్యోతిబాపులే (ఏంజెబి)ఖాళీ చేసిన స్కూల్ లో మెదక్,కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన స్కాట్ మాస్టర్లు, గైడ్ కెప్టనులకు శిక్షణ తరగతులకు మెదక్ జిల్లా విద్యాధికారి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న స్కాట్ మాస్టర్లు,గైడ్ కెప్టెన్ లు ఏడు రోజులు పాటు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశానికి సైనికులు ఏ విధంగా కష్టపడతారో స్కాట్ మాస్టర్,గైడ్ కెప్టెన్ కూడా సైనికుడిగా తయారు చేయాలన్నారు. బేసిక్స్ శిక్షణ పొందినవారే తమ విద్యార్థులకు సక్రమంగా శిక్ష నుంచి అవకాశం ఉంటుందన్నారు. క్రమశిక్షణకు మారు పేరు అని, విద్యార్థి దశలో ప్రతి ఒక్కరు స్కౌంట్ లో చేరాలన్నారు.
స్కాట్ ఏఎస్ఓసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..
రాష్ట్రలో ఈరోజు సంగారెడ్డి,జీడిమెట్ల, మహబూబ్ నగర్,మెదక్ జిల్లాలో స్కాట్ మాస్టర్,గైడ్ కెప్టెన్ లకు శిక్షణ ఇస్తున్నారు.ఇందులో మెదక్ జిల్లాలో ఎక్కువ మంది శిక్షణ పొందుతున్నశీదుకు చాలా సంతోషం, మెదక్ జిల్లా విద్యాది కారి రాజు, స్కాట్ మెదక్ జిల్లా కార్యదర్శి రాజేందర్ ప్రోత్సాహంతోనే అని ఆయన అన్నారు. అనంతరం స్కాట్ గైడ్ జెండా ఆవిష్కరణ చేశారు.
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా స్కాట్ జిల్లా కార్యదర్శి రాజేందర్, రాష్ట్ర అబ్జర్వర్స్ వెంకట స్వామి, జిల్లా శిక్షణ అధికారి మహిపాల్,ఆర్గనైజర్ కార్యదర్శి నాగరాజు, గైడ్ ఎల్వోసి అమర జ్యోతి, డిఆర్పి లతీఫా, శిరీష,మెదక్,కామారెడ్డి జిల్లాల స్కాట్ మాస్టర్, గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఆర్. విద్యార్థుల క్రీడా ప్రభంజనం..

- రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం (మహాప్రభ దినపత్రిక) నవంబర్ 16
పల్వంచ : క్రీడారంగంలో ఆర్.ఆర్. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో వాలీబాల్ పోటీలతో పాటు లాంగ్ జంప్‌లో విద్యార్థులు విశేష ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో వర్షిక, నిహారిక, మధు ప్రసన్నలు తమ ప్రతిభతో ఉత్తమ విజయాలను సాధించి బహుమతులు కైవసం చేసుకున్నారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం అభినందనీయమని, క్రీడాకారులకు పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. అనంతరం విజేతలైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆర్.ఆర్. విద్యార్థుల విజయాలు పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచాయి.

కుంగ్ ఫు పోటీల్లో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల ప్రతిభ

న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో విద్యార్థులకు అవార్డుల పంట



హైదరాబాద్ నవంబర్,16(మహాప్రభ)
హైదరాబాద్ లోని పఠాన్ చెరువు లో జరిగిన నేషనల్ ఓపెన్ కుంగ్ ఫు కరాటే అల్ స్టైల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబర్చి ట్రోఫీ మరియు మెడల్స్ సొంతం చేసుకున్నారు. లక్ష్యం శుటోఖాన్ కరాటే అకాడమీ మాస్టర్ అనిల్ యాదవ్ అధ్యర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు పాల్గొని తమ తమ ప్రదర్శనలు కనబర్చారు.ఈ పోటీల్లో షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబర్చి తమ సత్తా చాటారు.ఈ కార్యక్రమం లో మాస్టర్ హంషి, సాయి యాదవ్, శిహన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశంలో ఓ తార ట్రైలర్ విడుదల..

-అమ్మాయి కలకు అండగా దుల్కర్ సల్మాన్..!



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తెలుగు ప్రేక్షకులకు కూడా ఎంతో చేరువయ్యారు. ఆయన నటించే సినిమాలకు తెలుగులోనూ మంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా తెలుగు చిత్రం 'ఆకాశంలో ఓ తార' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. నవంబర్ 20న ఈ సినిమా తెలుగు, మలయాళం, హిందీ, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని పెంచిన ఈ సినిమా.. ట్రైలర్‌తో ప్రేక్షకుల్లో మరింత అంచనాలను పెంచుతోంది.ఈ చిత్రంలో సాత్విక వీరవల్లి ..కల్పన అనే గ్రామీణ యువతి పాత్రలో కనిపించనుంది. చిన్న గ్రామంలో జీవించే కల్పనకు వ్యోమగామి కావాలనే పెద్ద కల ఉంటుంది. తన పరిస్థితులు, ఎదురయ్యే అడ్డంకులు ఎన్ని ఉన్నా ఆ లక్ష్యాన్ని సాధించాలని ఆమె పట్టుదలగా ప్రయత్నిస్తుంది. ఈ ప్రయాణంలో కృష్ణ అనే పాత్రలో నటించిన దుల్కర్ సల్మాన్ ఆమెకు అండగా నిలుస్తాడు. కల్పన కలను నిజం చేయడానికి కృష్ణ ఎలా తోడ్పడ్డాడు? ఆమె ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించేందుకు ఎలా సహాయం చేశాడు? అనే అంశాల చుట్టూ ఈ కథ సాగనుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాల ద్వారా సినిమా కథలోని ప్రధాన అంశాలు ప్రేక్షకులకు కొంతవరకు పరిచయమయ్యాయి. తాజాగా వచ్చిన ట్రైలర్ మాత్రం కథలోని భావోద్వేగాలను మరింత బలంగా చూపించింది. ముఖ్యంగా ఓ సాధారణ గ్రామీణ అమ్మాయి అంతరిక్షంలోకి వెళ్లాలనే అసాధారణమైన కలను సాకారం చేసుకోవడానికి చేసే ప్రయత్నాలు ఆకట్టుకుంటున్నాయి. ఆమెకు అండగా నిలిచే కృష్ణ పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు. హృదయాన్ని తాకే సంభాషణలు, మనసుకు హత్తుకునే నేపథ్య సంగీతం కథకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. కల్పన కల, ఆమె ప్రయాణంలో ఎదురయ్యే కష్టాలు, కృష్ణ ఇచ్చే ధైర్యం.. ఇలా ప్రతి అంశాన్ని భావోద్వేగభరితంగా చూపించారు. ట్రైలర్ చూస్తుంటే వెండితెరపై ఈ కథను చూడాలనే ఆసక్తి కలుగుతోంది. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లితో పాటు శ్రుతి హాసన్, స్వాసిక, మురళీ శర్మ, రుహానీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నటీనటుల ప్రదర్శనలు కూడా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా కనిపిస్తున్నాయి. నిర్మాణ విలువలు రిచ్‌గా ఉండటంతో పాటు, కథకు తగ్గట్టుగా విజువల్స్‌ను రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. 'ఆకాశంలో ఓ తార' చిత్రానికి పవన్ సాదినేని దర్శకత్వం వహిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా, వైజయంతీ మూవీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమా నవంబర్ 20న తెలుగు, మలయాళం, హిందీ, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ రిపీట్?



ఎన్టీఆర్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో కల్యాణ్‌రామ్ సినిమా నిర్మిస్తున్నట్లు శనివారం అధికారికంగా బయటకొచ్చిన వార్త నందమూరి అభిమానుల్లో ఫుల్ జోష్‌ని నింపింది. ఆ జోష్‌ని రెట్టింపు చేస్తూ ఆ వెంటనే మరో వార్త కూడా ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. ఆ వివరాల్లోకెళ్తే.. అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'నేలకొండ భగవంత్‌కేసరి' చిత్రం ఏ స్థాయి విజయాన్ని అందుకుందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. రివార్డులతోపాటు అవార్డులను కూడా ఆ సినిమా సొంతం చేసుకున్నది.త్వరలో మళ్లీ ఈ కాంబినేషన్ రిపీట్ కానున్నదని, అగ్ర నిర్మాత దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించనున్నారని, 2028 సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానున్నదనేది ఈ వార్త సారాంశం. ప్రస్తుతం అనిల్ రావిపూడి 'జనవరి 12 విడుదల' చిత్రం పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా తర్వాత ఆయన ఎన్టీఆర్‌తో సినిమా చేస్తారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. మరి ఎన్టీఆర్ సినిమాను అనిల్ ఎప్పుడు పూర్తి చేస్తారు?.. బాలకృష్ణ సినిమాను ఎప్పుడు మొదలుపెడతారు?.. అసలు ఈ సినిమాలకు సంబంధించిన కథలు ఆయన దగ్గర సిద్ధంగా ఉన్నాయా? బాలయ్య సినిమాకు సంబంధించిన వార్తల్లో నిజమెంత? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



వారణాసి' షూటింగ్ పూర్తి.. త్వరలో రాజమౌళి భారీ సర్‌ప్రైజ్!



హైదరాబాద్:
దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కలయికలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి' నుంచి అదిరిపోయే అప్‌డేట్ వెలువడింది. సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం దృశ్య ప్రభావాలు, నేపథ్య సంగీతానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయని వెల్లడించింది. డబ్బింగ్ కార్యక్రమాలు ఇంకా ప్రారంభం కావాల్సి ఉందని తెలిపింది. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' చిత్రాలతో అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్న రాజమౌళి ఈ సినిమాను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్నారు. తాజాగా చిత్ర బృందం చేసిన ప్రకటనలో త్వరలో అసలైన భారీ సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు సంకేతాలివ్వడంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. మరో వీడియో, ప్రత్యేక దృశ్యాల విడుదల లేదా కథానాయకుడి పాత్రకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తారా? అన్న చర్చ సాగుతోంది. మహేశ్‌బాబు అభిమానులు ఈ ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

డబ్బింగ్ పనుల్లో జార్జి క్రిష్

శర్వానంద్ కథానాయకుడిగా శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్' పేరుతో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందుతున్న విషయం తెలిసిందే. మానస వారణాసి కథానాయిక. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రంలో క్రిస్టియన్ జార్జ్‌గా, హిందువు క్రిష్‌గా రెండు విభిన్న మతాలకు చెందిన పాత్రల్లో శర్వానంద్ కనిపించనున్నట్టు ప్రచార చిత్రాల ద్వారా ఇప్పటికే మేకర్స్ తెలియజేశారు.తాజాగా ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు మొదలయ్యాయి. హీరోయిన్ మానస వారణాసి తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెబుతున్నది. దీనికి సంబంధించిన వీడియోను మేకర్స్ విడుదల చేశారు. దర్శకుడు శ్రీను వైట్ల ఈ వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానున్న ఈ చిత్రానికి రచన: నందు సవిరిగాన, గోపీమోహన్, కెమెరా: కేవీ గుహన్, సంగీతం: అనూప్ రూబెన్స్, సహనిర్మాత: అజయ్ సుంకర.

ఇప్పటికీ దంపతులమే



సినీ సెలబ్రిటీల వైవాహిక జీవితాలపై సోషల్ మీడియాలో రూమర్లు రావడం కామన్. ఈ విషయంలో టాలీవుడ్ జంట కృష్ణవంశీ, రమ్యకృష్ణలు కూడా బాధితులే. కానీ తమపై వస్తున్న రూమర్లపై ఎప్పుడూ ఈ జంట స్పందించలేదు. అయితే.. ఇన్నాళ్లకు వాటన్నింటికీ చెక్ పెడుతూ తమ వ్యక్తిగత జీవితం గురించి ఓ పాడ్ కాస్ట్‌లో మాట్లాడారు రమ్యకృష్ణ. 'మా పళ్లై 20 ఏళ్లు. అయినా మాపై రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఈ గాలి వార్తలు సృష్టించేవారందరికీ నేను చెప్పేదొక్కటే.. నేను, కృష్ణవంశీ ఇప్పటికీ భార్యభర్తలమే.మా అబ్బాయి పుట్టినప్పుడు చెన్నై-హైదరాబాద్ ఎక్కువగా ట్రావెల్ చేసేదాన్ని. దాంతో వాడి ఆరోగ్యం దెబ్బతినింది. అందుకే ఇక చెన్నైలోనే ఉండాలని ఫిక్స్ అయ్యాను. పిల్లాడి ఆరోగ్యరీత్యా సంతోషంగా వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నాం. కృష్ణవంశీ నా వర్క్‌లోకి రారు. నేను ఆయన వర్క్‌లోకి వెళ్లను. ఇద్దరం ఒకర్నొకరం గౌరవించుకుంటూ జీవితాన్ని సాగిస్తున్నాం. దూరంగా ఉంటున్నా.. మేం ఇప్పటికీ దంపతులమే..' అంటూ రమ్యకృష్ణ స్పష్టం చేశారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com